# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 26-09-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-09-26 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-09-27 | 2023-09-28 | 2023-09-29 | 2023-09-30 | 2023-10-01 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 2.0 | 2.0 | 4.0 | 6.0 | 1.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.8 | 33.3 | 33.8 | 34.0 | 34.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.4 | 24.7 | 24.5 | 24.8 | 24.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 85 | 82 | 80 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 70 | 66 | 64 | 58 | 55 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 260 | 250 | 250 | 250 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 5 | 5 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వరి నారు మడులు పోసుకునే రైతులు తప్పనిసరిగా 3 గ్రా. కార్బన్డిజెం కిలో విత్తనానికి చొ.న విత్తన శుద్ధి చేసి మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని చల్లుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా హెక్సాకొనజోల్ 2 మి.లీ./లీ. (లేక) ప్రోపికోనజోల్ 10 మి.లీ./10 లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం డ్రమ్ సీడర్ తో నేరుగా వరి విత్తే రైతులు విత్తిన 3-5 రోజులప్పుడు కలుపు నివారణగా పైరజోసల్ఫురాన్ఇథైల్ ఎకరాకు 80 గ్రా. చొప్పున ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావణాన్ని 20 కిలోల ఇసుకలో కలిపి సమానంగా వెదజల్లుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగలో పచ్చదీపపు పురుగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరపలో నల్లి మరియు తామర పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జోలోన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుతం మామిడిలో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు కొమ్మ కత్తిరింపులు చేపట్టని తోటల్లో ఆంత్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంధ్ర నాశిని మందులు 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. • పై తెగుళ్ళను ప్రస్తుతం నివారించనిచో ఇవి పూత దశలో కూడ వ్యాపించి దిగుబడులు తగ్గే అవకాశం వుంది. |
| టమోటా | • పండు ఈగ అధికంగా ఆశించే అవకాశం వున్నదున మిథైల్ యుజనాల్ బుట్టలు ఎకరాకు 6 చొ.న అమర్చి మలథయాన్ 2 మి.లీ. మరియు కొంత బెల్లం లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. పురుగు ఉధృతి అధికంగా వుండి ఆడ పండు ఈగ కూడ ఉన్నట్లయితే ప్రోటీన్ హైడ్రోలైసేట్ 10 గ్రా. మరియు మలతయాన్ 2 మి.లీ. కొంత బెల్లము లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |